గ్రేటర్‌లో లక్ష దాటిన అప్లికేషన్లు

హనుమకొండ జిల్లాలో 81,459 దరఖాస్తులు

హనుమకొండ/వరంగల్/గీసుగొండ/పోచమ్మమైదాన్, డిసెంబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో జిల్లాలో ఇప్పటివరకు 81,459 దరఖాస్తులను స్వీకరించినట్లు హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం 45,698 దరఖాస్తులు స్వీకరించామన్నారు. అలాగే, గ్రేటర్ పరిధిలోని 66 డివిజన్లలో 1,02,086 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు ఫారాల కొరత లేదని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. కాగా, ప్రజాపాలనలో వచ్చే దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. గీసుగొండ మండలంలోని మచ్చాపురం, ఆరెపల్లి, దమ్మతండా, అనంతారంతోపాటు 21వ డివిజన్ లోతుకుంటలో కేంద్రాలను శనివారం ఆమె పరిశీలించారు. ప్రజలు జిరాక్స్ సెంటర్ల వద్ద దరఖాస్తు ఫారాలు తీసుకోవద్దని, అధికారులే అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, తహసీల్దార్లు రియాజుద్దీన్, ఎండీ ఇక్బాల్, ఎంపీడీవో వీరేశం, ఎంపీపీ సౌజన్య కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ పాల్గొన్నారు.

దరఖాస్తు ఫారాలు ఇవ్వకుంటే చర్యలు

శాయంపేట, డిసెంబర్ 30 : ప్రజాపాలన దరఖాస్తు ఫారాలను ఇవ్వకుండా పంపిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా పరిశ్రమల శాఖ జీఎం, మండల ప్రత్యేకాధికారి హరిప్రసాద్ సిబ్బందిని హెచ్చరించారు. శాయంపేటలో దరఖాస్తుల కోసం జనం ఆగమవుతున్నారని 'నమస్తే'లో కథనం రావడంతో ఆయన శనివారం శాయంపేట జీపీని పరిశీలించారు. రేషన్‌కార్డులు అవసరం లేదని, ఎవరు దరఖాస్తు అడిగినా ఇవ్వాలని కార్యదర్శికి సూచించారు. ఎవరూ జిరాక్సు దరఖాస్తులను ఇవ్వొద్దన్నారు.

గడువులోగా పెండింగ్ చలాన్లు చెల్లించాలి

పోస్టర్‌ను అవిష్కరిస్తున్న సీపీ, న్యాయమూర్తులు

సుబేదారి, డిసెంబర్ 30 : వాహన యజమానులు గడువులోగా పెండింగ్ చలాన్లు చెల్లించి డబ్బు ఆదా చేసుకోవాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ విభాగం చైర్‌పర్సన్ కృష్ణ మూర్తి రాధాదేవి, న్యాయమూర్తులు ఉపేందర్‌రావు, సాయి కుమార్‌తో కలిసి సోషల్ మీడియా ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. జనవరి 10లోపు పెండింగ్ చలాన్లు చెల్లించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ భోజరాజు, సీసీఆర్‌బీ ఏసీపీ కృష్ణ, సీఐ షుకూర్, ట్రాఫిక్ ఎస్సైలు సుజాత, సీతారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ. 80.17 లక్షలు

ఐనవోలు, డిసెంబర్ 30: ఐనలోలు మల్లికార్జునస్వామి హుండీ, టిక్కెట్ల ద్వారా వచ్చిన ఆదాయాన్ని శనివారం ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో లెక్కించారు. 90 రోజులకు 18 హుండీలను తెరిచి లెక్కించగా, రూ.8,55,088 ఆదాయం సమకూరింది. టిక్కెట్ల ద్వారా రూ. 71,62,422 ఆదాయం వచ్చింది. మొత్తం రూ. 80,17,510 ఆదాయం వచ్చినట్లు ఈవో ప్రకటించారు. ఎండోమెంట్ నుంచి సంజీవరెడ్డి పరిశీలించగా, తహసీల్దార్ నవీన్‌కుమార్, ఎస్సై నవీన్‌కుమార్, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర సేవా సమితి మహబూబాబాద్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జాతరపై సమీక్ష

ఐనవోలు మల్లికార్జునస్వామి జాతరపై ఆదివారం మంత్రి కొండా సురేఖ సమీక్షించనున్నారు. కాగా, ఐనవోలు నుంచి వరంగల్ వెళ్లే డబుల్‌రోడ్డు గ్రామ సమీపంలో వర్షం కారణంగా కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఇటీవల ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వచ్చి జాతర ఏర్పాట్లను పరిశీలించి, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అయినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. మంత్రి సమీక్ష తర్వాతనైనా జాతర ఏర్పాట్లలో వేగం పుంజుకోవాలని గ్రామస్తులు, భక్తులు ఆశిస్తున్నారు.

అమ్మవారిపేట జాతర ఏర్పాట్లపై సమావేశం

కరీమాబాద్, డిసెంబర్ 30: మేడారం జాతరను పురస్కరించుకుని దామెరగుట్ట వద్ద నిర్వహించనున్న అమ్మవారిపేట సమ్మక్క-సారలమ్మ జాతరపై శనివారం ఉర్సులోని నాగమయ్య గుడిలో ఈవో కమల, జాతర కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. జాతర నిర్వాహణ, ఏర్పాట్లపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. జాతర విజయవంతానికి కలిసికట్టుగా పని చేయాలని ఆమె కోరారు.

రూ.20 లక్షల బీమా చెక్కు అందజేత

శాయంపేట, డిసెంబర్ 30 : శాయంపేటకు చెందిన రాచర్ల సంధ్య రైలు ప్రమాదంలో మృతి చెందగా శాయంపేట ఎస్‌బీఐ శాఖలో పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన రూ.20లక్షల చెక్కును సంధ్య కూతురుకు మేనేజర్ చక్రధర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్యామ్ శనివారం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

తలనొప్పి వేదిస్తుందా..

★నిరంతరం తలనొప్పి, వాంతికి వచ్చినట్లుగా ఉండటం, అల్లరి భరించలేక పోవడం, చికాకుగా ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియోఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED

★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.
NTW-5682

HOUSE FOR SALE

★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

TO-LET

★#1-7-1589, శ్రీనివాస నగర్, HNK, కాళోజీకళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 2BHK 1st Floor, Rs. 7500/- అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655.
NTW-00

OWN BUSINESS OFFER

★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+జైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

హనుమకొండ జడ్పీలో ప్రొటోకాల్ రగడ

- ప్రజాపాలన, మంత్రి సమీక్షకు ఆహ్వానం పంపలేదని సభ్యుల ఆగ్రహం
- కార్యాలయం ఎదుట నిరసన

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును సన్మానిస్తున్న జడ్పీ చైర్మన్, సభ్యులు

హనుమకొండ, డిసెంబర్ 30 : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రొటోకాల్ రగడ రగులుకుంది. ప్రజా పాలన కార్యక్రమంతోపాటు ఇటీవల హనుమకొండ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపీపీలకు ఆహ్వానం పంపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ కార్యక్రమాలకు పార్టీలకతీతంగా అందరినీ ఆహ్వానించే వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తప్పుబట్టిన జడ్పీటీసీలు, ఎంపీపీలు సభ నుంచి అర్ధాంతరంగా వెళ్లి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. శనివారం హనుమకొండ జడ్పీ సమావేశ మందిరంలో చైర్మన్ మారపెల్లి సుధీర్‌కుమార్ అధ్యక్షతన వరంగల్ అర్బన్ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఎన్నికై జడ్పీ సమావేశానికి మొదటి సారి వచ్చిన కేఆర్ నాగరాజును సన్మానించారు. అనంతరం జడ్పీటీసీలు వంగ రవి, పిట్టల శ్రీలత, చాడ సరిత, కల్యాణి, సునీత, కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీషేక్, ఎంపీపీలు మార్నేని మధుమతి, సమ్మిరెడ్డి, కవిత, మేకల స్వప్న, అనిత మాట్లాడుతూ.. ప్రజాపాలన దరఖాస్తులపై ప్రజల్లో గందరగోళం నెలకొందని, ప్రజా ప్రతినిధులను సమావేశాలకు పిలిస్తే సందేహాలు నివృత్తి చేసుకొని ప్రజలకు చెప్పేవారమన్నారు. ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి ప్రభుత్వానికి కళ్లు, చెవులు అధికారులే నని మాట్లాడడం ప్రజాప్రతినిధులను అవమానించినట్లేనని మండిపడ్డారు.

హామీలను అమలు చేస్తాం..

ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు ఏర్పాటైన ప్రభుత్వం వారి ఆకాంక్ష మేరకు పని చేస్తుందన్నారు. నాలుగు నెలలుగా హాస్టళ్లకు డైట్ చార్జీలు రావడం లేదని, వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఐనవోలు జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు.

అప్రజాస్వామికంగా ప్రజాపాలన..

ప్రజాపాలన కార్యక్రమం అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్నారని జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్ విమర్శించారు. ఎన్నికల వరకే పార్టీలుగా పనిచేయాలని, ఆ తర్వాత ప్రభుత్వం, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఫలితాలు వస్తాయన్నారు.



చెన్నారావుపేట: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

అర్హులందరికీ పథకాలు అందజేస్తాం: దొంతి

చెన్నారావుపేట/నర్సంపేటరూరల్, డిసెంబర్ 28: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం అమీనాబాద్‌లో శనివారం జరిగిన ప్రజాపాలనలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పత్తినాయక్, సర్పంచ్ సిద్దన రమేశ్, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎస్సై శ్రీనివాస్, ఎంపీవో శ్రీధర్ రాజు, పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ సునీతా సాయిలు పాల్గొన్నారు. అలాగే, నర్సంపేటలోని ద్వారకపేట 6, 7వ వార్డులు, కమ్మపల్లి, చంద్రయ్యపల్లిలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాధవరెడ్డి పాల్గొన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం, తహసీల్దార్ విశ్వప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస రావు, ఏపీఎం మహేందర్, ఎంపీవో సునీల్‌కుమార్‌రాజ్ పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న అరూరి

ఓదార్చుతున్న అరూరి రమేశ్

మడికొండ, డిసెంబర్ 30: గ్రేటర్ 45వ డివిజన్ తరాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మేరుగు రమేశ్ అంత్యక్రియల్లో శనివారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేరుగు రమేశ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంరతం కుటుంబ సభ్యులను ఓదార్చారు.

చిన్నారులను రక్షించుకుందాం

సుబేదారి, డిసెంబర్ 30 : వెట్టిచాకిరీ నుంచి చిన్నారులను రక్షించుకుందామని అదనపు డీసీపీ రాగ్యా నాయక్ అన్నారు. శనివారం కమిషనరేట్‌లో ఆయన మాట్లాడుతూ.. జనవరి మొదటి వారంలో ప్రారంభం కానున్న ఆపరేషన్ స్మైల్ 10వ విడుత కార్యక్రమాన్ని విజయంతం చేయాలన్నారు. రోడ్లపై భిక్షాటన, వివిధ షాపుల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి అప్పగించాలని లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే 100కు సమాచారం అందించాలన్నారు. సమావేశంలో ఏహెచ్ఐయూ ఇన్‌స్పెక్టర్ వెంకట్రాం, ఎస్సైలు ఫసియుద్దీన్, మల్లేశ్ వరంగల్ డీఎంహెచ్‌వో వెంకటరమణ, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అనిల్ చందర్, వసుధ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి రాజీనామా

నర్సంపేట, డిసెంబర్ 30: జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు శివకోటితోపాటు పలువురు నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు నర్సంపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివకోటి మాట్లాడారు. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అవలంబించిన వ్యవహారశైలి, పలు కారణాల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో వంగ మధు, ఓర్సు రాజేందర్, కుండె రాజ్‌కుమార్, గంగుల రంజిత్, సుధగాని ప్రదీప్, భీముడు, సందీప్‌రెడ్డి, గాండ్ల అరుణ్, ఎల్లబోయిన డేవిడ్, షేక్ హుస్సేన్, రాసమల్ల పవన్‌కల్యాణ్ ఉన్నారు.

నిట్‌లో జాతీయ వర్క్‌షాప్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 30 : వరంగల్ నిట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌లో రీసెంట్ ట్రెండ్స్‌పై 16వ జాతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్‌నకు ఐఐటీ భిలాయ్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్, నిట్ మినార్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మద్దతునిచ్చాయి. ఇందులో సుమారు 63 మంది రీసెర్చ్ స్కాలర్లు, ఫ్యాకల్టీ పాల్గొన్నారు. నిట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ వీటీ సోమశేఖర్ టెస్టింగ్‌లో సరికొత్త ట్రెండ్స్‌పై వర్క్‌షాప్ నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ బృందాన్ని అభినందించారు. కాగా, ప్రొఫెసర్ రాధాకృష్ణ ఫైనాన్షియల్ చైర్‌గా కార్యక్రమంలో కీలకపాత్ర పోషించారు.

వీసీ రమేశ్‌కు పుస్తకాన్ని అందజేస్తున్న ప్రతినిధులు

ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ భావితరాలకు ఉపయుక్తం : కేయూ వీసీ

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 30 : కేయూలో 82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ నిర్వహించడం విశ్వవిద్యాలయ చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన సందర్భమని వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. కేయూ ఆడిటోరియంలో రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సదస్సు ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ.. మూడు రోజుల కాంగ్రెస్‌లో ఫలవంతమైన చర్చలు, ప్రసంగాల ద్వారా నూతన విజ్ఞాన మార్పిడీ జరిగిందని, అవి భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మూడు రోజుల హిస్టరీ కాంగ్రెస్‌లో మూడు సమాంతర సెషన్లు, 6 సెక్షనల్ సెషన్లు, 2 ప్రత్యేక లెక్చర్లు, ఒక సింపోజియంలో దేశంలో పాటు మలేషియా, సింగపూర్, అమెరికా, ఉజ్బెకిస్తాన్ దేశాల నుంచి మొత్తం 1,500 మంది పాల్గొన్నారని, 1,146కు పైగా పరిశోధన పత్రాలు సమర్పించారని పేర్కొన్నారు. సమావేశంలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ జనరల్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఆదిత్య ముఖర్జీ, ప్రొఫెసర్లు ఎస్ఏ నదీం రేజావీ, ఎస్ రేఖి, మహ్మద్ జాఫ్రి, ఎస్ శ్రీనాథ్, మనోహర్, ప్రజాసంబంధాల అధికారి పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి'

రాయపర్తి/పర్వతగిరి, డిసెంబర్ 30 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు వినియోగించుకోవాలని కేంద్ర సహకార శాఖ మంత్రి బీఎల్ వర్మ సూచించారు. రాయపర్తి మండలంలోని కొత్తూరుతోపాటు పర్వతగిరి మండలంలోని ముంజాలకుట తండాలో శనివారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. మాజీ ఎమ్మెల్యేలు గుండెబోయిన విజయరామారావు, కొండేటి శ్రీధర్, బ్యాంకు అధికారులుపాల్గొన్నారు.

అభ్యర్థులు ఖర్చుల వివరాలు అందజేయాలి

ఖిలావరంగల్, డిసెంబర్ 30 : గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తుది ఖర్చుల వివరాలను వచ్చే నెల నాలుగో తేదీలోగా అందజేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకుడు అమిత్ ప్రతాప్‌సింగ్ సూచించారు. వరంగల్ కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల నివేదికను శనివారం పరిశీలించారు. నర్సంపేట 15 మంది, వరంగల్ తూర్పు 26 మంది, వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన 14 మంది అభ్యర్థులు ఖర్చుల వివరాలను అందజేశారన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు వివరాలు సమర్పించలేదన్నారు. సమావేశంలో ఎన్నికల వ్యయ నోడల్ అధికారి సంజీవ్‌రెడ్డి, సహాయ సహకార అధికారి మానస పాల్గొన్నారు.

కోల జనార్దన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్

హనుమకొండ, డిసెంబర్ 30 : కోల జనార్దన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. టీఆర్ఎస్ ఆవిర్భవించిన తొలి రోజుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా జనార్దన్ పని చేశారని, ఆయన అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. జనార్దన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఎమ్మెల్సీ కవితకు కాజీపేటలో ఘన స్వాగతం

కాజీపేట, డిసెంబర్ 30 : జిల్లాకు విచ్చేసిన భారత జాగృతి వ్యవస్థాపకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కాజీపేట బాపూజీనగర్ చౌరస్తాలో శనివారం జాగృతి, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఆమెకు ఎంపీ పసునూరి దయాకర్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్, జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలను అందచేశారు. బాపూజీనగర్ చౌరస్తా నుంచి ఆమె కార్ల ర్యాలీతో నగరానికి తరలివెళ్లారు. స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ఖిలావరంగల్, డిసెంబర్ 30 : ఖిలావరంగల్‌లో అభయహస్తం దరఖాస్తులను విక్రయిస్తున్న ధర్మపురి రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పున్నం చందర్ తెలిపారు. ఒక్కో దరఖాస్తుకు రూ. 40 తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా దరఖాస్తు ఫారాలను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

గులేర్ గురితప్పి.. పగిలిన 'వందే భారత్' అద్దం

వ్యక్తిని అరెస్టు చేసిన ఆర్పీఎఫ్ సిబ్బంది

కాజీపేట, డిసెంబర్ 30 : గులేర్‌తో పక్షిని వేటాడుతుండగా గురితప్పి రాయి తగిలి వందేభారత్ రైలు అద్దం పగిలిన ఘటన జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం జరిగింది. కాజీపేట ఆర్పీఎఫ్ సీఐ సంజీవరావు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు వందే భారత్ రైలు కిటికీ అద్దాన్ని రాయితో పగులగొట్టినట్లు సమాచారం వచ్చింది. దీంతో ఆర్పీఎఫ్, జీఆర్పీ, లోకల్ పోలీసుల సహకారంతో ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో క్యాట్‌బాల్(గులేర్)తో పక్షులను వేటాడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడు జనగామ జిల్లా అంబేద్కర్ నగర్‌కు చెందిన హరి బాబుగా గుర్తించారు. శనివారం పక్షులను వేటాడుతుండగా గురి తప్పి రాయి తగిలి రైలు అద్దం పగిలినట్లు ఒప్పుకున్నాడు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేశామని ఆర్పీఎఫ్ సీఐ తెలిపారు. కార్యక్రమంలో జీఆర్పీ ఎస్సై ఐలయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

హసన్‌పర్తి, డిసెంబర్ 30 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలకేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్ నుంచి అవినాష్‌రెడ్డి తన కుమారుడితో కలిసి బైక్‌పై వరంగల్‌కు శనివారం రాత్రి వస్తున్నాడు. హసన్‌పర్తి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న ఆర్చి వద్దకు చేరుకోగానే హనుమకొండ నుంచి చంద్రగిరి చిట్టిబాబు బైక్‌పై అతివేగంగా వచ్చి అవినాష్‌రెడ్డిని ఢీకొట్టాడు. దీంతో అవినాస్‌రెడ్డి తలకు తీవ్ర గాయాలు కాగా, అతడి కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు ఎంజీఎం దవఖానకు తరలించారు. క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి, కానిస్టేబుల్ నాగరాజు పాల్గొన్నారు.

దాడి ఘటనపై ఎస్ఈకి వినతి

హసన్‌పర్తి, డిసెంబర్ 30 : పలివేల్పులలో ఏఈ కిశోర్‌పై దాడిని ఖండిస్తూ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఏఈఈ హనుమకొండ జిల్లా బ్రాంచ్ కమిటీ అధ్యక్షుడు ఎండీ గులాం యాజ్దాని, జనరల్ సెక్రటరీ ఎండీ హమీద్ ఆధ్వర్యంలో శనివారం ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. డీఈ శేషగిరి, ఏఈఈలు పాల్గొన్నారు.

మీసేవ సెంటర్ల తనిఖీ

ఖానాపురం, డిసెంబర్ 30: ఖానాపురం, నర్సంపేట, నెక్కొండ మండలాల్లోని మీసేవ సెంటర్లను ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్‌కుమార్ శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ప్రజల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాల మరమ్మతు షెడ్ నిర్వహణకు ప్రత్యేక యాప్

గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

షెడ్‌ను తనిఖీ చేస్తున్న రిజ్వాన్ బాషా

వరంగల్, డిసెంబర్ 30 : వాహనాల మరమ్మతుల షెడ్ నిర్వహణకు ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేయనున్నట్లు గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. బాలసముద్రంలోని వాహనాల మరమ్మతు కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెహికిల్ షెడ్‌లో వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఉదయం 5 గంటల నుంచి షిఫ్టుల వారీగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పంక్చర్ చేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలన్నారు. విడి భాగాల నిల్వకు ప్రత్యేకంగా గోడౌన్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, ఈఈ సంజయ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు, రేపు దరఖాస్తుల స్వీకరణ బంద్

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఆదివారం, సోమవారం ఉండదని గ్రేటర్ కమిషనర్ ప్రకటనలో తెలిపారు. జనవరి 2 నుంచి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని చెపారు.

కలహాల కాపురాన్ని చక్కదిద్దిన లోక్ అదాలత్

న్యాయమూర్తుల చొరవతో ఒక్కటైన భార్యాభర్తలు

వరంగల్ లీగల్, డిసెంబర్ 30 : నిత్య కలహాలతో విడిపోయి కోర్